జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 24 జనవరి 2026 పేజీలు : 14



2 లో..

కోదాడలో 'ఆల్ఫా 16 మెన్స్ సెలూన్' ప్రారంభం

## సాగర్ సందర్శించిన సెక్షన్ ఆఫీసర్ల బృందం

2 లో..



అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శుక్రవారం కేంద్ర అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం సందర్శించారు.ఢిల్లీకి చెందిన ఇనిస్ట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లుగా(గ్రూప్ 2) నియమితులై శిక్షణ పొందుతున్న వారు తెలంగాణ రాష్ట్రం హైదరాబా దులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో వారం రోజులుగా శిక్షణ పొందుతున్నారు

### చెరువుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై

# జిల్లా కలెక్టర్ - ఎస్పీ పర్యవేక్షణ

జిల్లా ఎస్పీ చరణ్ చంద్ర పవర్ తో కలిసి
జిల్లా కలెక్టర్ ఐ.చంద్రశేఖర్ పరిశీలన



2 లో..

## శివ స్వాములకు అన్నప్రసాదం ఏర్పాటు

**ఆత్మకూర్ ఎం జనవరి 23(ప్రజా జ్యోతి)**

ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివదీక్ష తీసుకున్న శివ స్వాములకు శుక్రవారం రోజున శిగ లక్ష్మీ మల్లేష్ గౌడ్ అన్నప్రసాదం (బిక్ష, అల్పాహారం) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివ స్వాములు ఆయన కుటుంబ సభ్యులకు అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్?తో పాటు పలువురు శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



### ఘనంగా సుభాష్ చంద్రబోస్

# జయంతి వేడుకలు

**చిట్యాల జనవరి 23(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

భారత స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను చిట్యాల మున్సిపా లిటీ పరిధిలోని 10వ వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన చిత్రపటానికి అధ్యక్షులు ఐలపురం నరేష్ పూలమా లలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. భారత స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహనీయుడు నేతాజీ చంద్రబోస్ అని సాయిధ పోరాటం ద్వారానే ఆంగ్లేయలతో జరిగే పోరాటంలో విజయం సాధించవచ్చు అని నమ్మిన గొప్ప సిద్ధాంతపర వ్యక్తి అని ఆయన ఆశయ సాధనకోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి మద్ది మధు, ఉపాధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం, కార్యదర్శి చింతపల్లి ప్రవీణ్, కార్యవర్గ సభ్యులు సిలివేరు పరమేష్, నిమ్మనగోటి శ్రీనివాస్,గూడ అఖిల్, సిలివేరు రిశ్వంత్,కమ్మంపాటి సతీష్, ఏరుకొండ వెంకటేష్,దేశెట్ల శ్రీకాంత్, యదాసు రాము,నరముల సాయి, తదితరులు పాల్గొన్నారు.



### వ్యవసాయం

# ఒక విజ్ఞానం...

సతీ సమేతంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులు
100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాల శంకుస్థాపన
రెండు కోట్ల 47 లక్షల రూపాయల వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ అందచేత
స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు చెక్ అందచేత
జనం మెచ్చిన నాయకుడు ఉత్తమ్.... గవర్నర్
కృష్ణ ,గోదావరి నది జలాలలో ఒక చుక్క నీటి వాటాను కూడా వదులుకొం...నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యం....ఉత్తమ్
రానున్న రోజుల్లో ఐటీ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుంది... వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

7



# చెరువుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ - ఎస్పీ పర్యవేక్షణ

### జిల్లా ఎస్పీ చరణ్ చంద్ర పవర్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పరిశీలన

నార్కట్ పల్లి, జనవరి 23 ( ప్రజా జ్యోతి ): సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి లక్షలాది భక్తుల రాక నేపథ్యంలో భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ చరచంద్రా పవార్ మాట్లాడుతూ.. సుమారు 1000 మంది పోలీస్ సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, సీసీటీవీ కెమెరాలు, కమాండో కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర నిఘాను ఏర్పాటు చేశామని, దొంగతనాల నివారణకు ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగాన్ని కూడా అందుబాటులోకి తెచ్చామని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్, ట్రాఫిక్ ప్లాన్లను అందుబాటులోకి తెచ్చామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని శాఖలు సమన్వయలతో సమావేశం ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, ఆలయ ఈవో సాల్వాది మోహన్ బాబు, సిఐ నాగరాజు, ఎస్సై విష్ణుమూర్తి పాల్గొన్నారు.

## కోదాడలో 'ఆల్ఫా 16 మెన్స్ సెలూన్' ప్రారంభం





**కోదాడ టౌన్, జనవరి 23 ( ప్రజా జ్యోతి):?**

కోదాడ పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఆల్ఫా 16 మెన్స్ సెలూన్'ను పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు ప్రారంభించారు. శుక్రవారం సెలూన్ నిర్వాహకులు అల్తాఫ్ అలీ ఆసిఫ్ అలీ లతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి సెలూన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా యువతకు, పురుషులకు మేలైన స్టైలింగ్ సేవలను అందించేందుకు ఇటువంటి ఆధునిక సెలూన్లు రావడం శుభపరిణామన్నారు. అత్యాధునిక పరికరాలు, నిష్ణాతులైన హెయిర్ స్టైలిస్టులతో ఈ సెలూన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సెలూన్ నిర్వాహకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## సాగర్ సందర్శించిన సెక్షన్ ఆఫీసర్ల బృందం

నాగార్జునసాగర్,జనవరి 23 ప్రజా జ్యోతి అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శుక్రవారం కేంద్ర అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం సందర్శించారు.ఢిల్లీకి చెందిన ఇనిస్ట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లుగా(గ్రూప్ 2) నియమితులై శిక్షణ పొందుతున్న వారు తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో వారం రోజులుగా శిక్షణ పొందుతున్నారు వీరు భారత్ దర్శన్ లో భాగంగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ భగవాన్ ఆధ్వర్యంలో 70 మంది సెక్షన్ ఆఫీసర్లు నాగార్జునసాగర్ ను సందర్శించారు.సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను,బుద్ధవనాన్ని సందర్శించారు,వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు, నాగార్జున కొండ చారిత్రక వివరాలు, బుద్ధవనం విశేషాలను వివరించారు.బుద్ధ వనములోని సమావేశ మందిరంలో బుద్దవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించిన అనంతరం బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బౌద్ధం గురించి ఆచార్య నాగార్జున గురించి తెలియచేశారు. వీరితోపాటు సాగర్ సిఐ శ్రీను నాయక్, ప్రోటోకాల్ ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి,సెక్షన్ ఆఫీసర్ల కోఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## బ్రిలియంట్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు

**ఆత్మకూర్ ఎం జనవరి 23(ప్రజా జ్యోతి)**

వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని బ్రిలియంట్



స్కూల్?లో సరస్వతీ దేవి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద శ్రీ పండితులు అంకిత్ శర్మ, కార్తీక్ శర్మచే సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా పాఠశాలలో చేరనున్న చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, స్కూల్ చైర్మన్ ప్రతికంఠం పూరంచందర్ రాజు, ప్రిన్సిపల్ పావని కోటేశ్వరి, రచ్చ గోవర్ధన్, మజ్జిగ లక్ష్మయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

### ఘనంగా వసంత పంచమి వేడుకలు..

నూతనకల్. జనవరి 23 (ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలను వేద పండితుల నడుమ శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ విద్యార్థులకు సరస్వతీదేవి,వసంత పంచమి విశిష్టతను తెలియజేశారు.పాఠశాల విద్యార్థులందరూ పూజా కార్యక్రమంలో పాల్గొనగావేద పండితులచే వేదాశీర్వచన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న గౌడ్,మొగుళ్ళ వెంకటనారాయణ గౌడ్ మొహమ్మద్ మతిన్,నల్లగొండ వెంకట్,మొగుళ్ళ మధుసూదన్ గౌడ్,సౌమ్య,ప్రియాంక,రాజేశ్వరి నవ్య,హేమలత,సునీత,యాస్మిన్, ప్రియాంక,స్వప్న,పావని, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రాణాలకు ముప్పు: ఎస్సై నాగరాజు

**నూతనకల్.జనవరి 23 (ప్రజాజ్యోతి):**

అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై



స్థానికి పోలీస్ లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్సై నాగరాజు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని అన్నారు. మత్తులో వాహనాలు నడపడంతో ప్రమాదాలకు అవకాశం ఉందన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం నేరమని, అట్ల చేసినట్లయితే జైలు శిక్షలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల వాహనాలు నడిపే వారే కాకుండా ఎదుటి వారు కూడా ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఘనంగా జయంతి వేడుకలు

ఆత్మకూర్ ఎం జనవరి 23 (ప్రజా జ్యోతి)



నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా స్థానిక హైస్కూల్ ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు అర్పించి, వీర స్మరణార్థ నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షులు డి.మురలీకృష్ణ కార్యదర్శి వై.మహేందర్ స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, దొంతరబోయిన భాస్కర్, బూడిద శేఖర్ గౌడ్, తవిటి హరిబాబు, మల్లం నవీన్, దుంపటి బాబు,గుండెగాని కిరణ్,పారుపల్లి ప్రణయ్, గణేష్ పాల్గొన్నారు.

# మోత్కూరులో మున్సిపల్ ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం

**మోత్కూరు, జనవరి 23 (ప్రజాజ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ గౌరవ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మోత్కూర్ పురపాలక సంఘ కార్యాలయంలో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల విధులపై అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం జిల్లా మాస్టర్ ట్రైనర్ ఆధ్వర్యంలో నిర్వహించబడగా, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ (ఎఫ్ఎస్టి), స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ (ఎస్ఎస్టి), మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎస్సిసి) పర్యవేక్షణ అధికారులు తదితర ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నియమావళికి అనుగుణంగా నిర్వహించేందుకు అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రభాకర్, జోనల్ అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో నేతాజీ జయంతి ఘనోత్సవం...



**విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ**

భూదాన్ పోచంపల్లి, జనవరి 23 (ప్రజాజ్యోతి):పట్టణ కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉత్సవం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి హాజరై నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కటింగ్ చేసి నివాళులు అర్పించారు. అలాగే వసంత పంచమి శుభ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు 500 పరీక్ష పాడ్స్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సంఘం అధ్యక్షులు గునిగంటి రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు డబ్బికార్ సహేష్, వేముల పాండు, రామ్ నర్సింహ, ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్, కోశాధికారి వంగూరి రాజు తదితర సభ్యులు ముక్తాల వెంకటేష్, ఏలే హరిశంకర్, కొయ్యడ శ్రీను, గంజి రామదాసు, ఆనంద్, పాండు, వెంకటేష్, సోను, శ్రీను, శేఖర్, భాస్కర్, శంకర్, సంజు, ప్రసాద్, చింటూ, మణి, జగన్, చరణ్, శివ, సిద్ధు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**కోదాడ టౌన్, జనవరి 23 (ప్రజా జ్యోతి):**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను శుక్రవారం కోదాడ పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నాయకులు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. లోకేష్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు



అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ కమిటీ సభ్యులు ముత్తినేని సైదేశ్వర్ రావు,ఓరుగంటి ప్రభాకర్,సీనియర్ నేత మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గుళ్ళ పల్లి సురేష్,పట్టణ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు,రైతు సంఘం నాయకులు కొల్లు వెంకటేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షులు కొల్లు సత్యనారాయణ,పిట్టల శోభన్ బాబు,చాపల శ్రీనివాసరావు,నారాలోకేష్ యువసేన అధ్యక్షుడు కోదాడ రేవంత్ రెడ్డి,పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ముంద్రా రవికుమార్,బాలకృష్ణ,అనంతగిరి మండల ఉపాధ్యక్షులు ఏటుకూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెరిక సంఘం జిల్లా నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే అభినందనలు



**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని కలిసిన పెరిక సంఘం నేతలు**

కోదాడ టౌన్, జనవరి 23 (ప్రజా జ్యోతి):? సూర్యాపేట జిల్లా పెరిక సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సముద్రాల రాంబాబు, ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్ధన్‌లు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి, వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కుల సంఘాలు సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బుడిగం కిరణ్ కుమార్, రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పెరిక హాస్టల్ ప్రధాన కార్యదర్శి సుందరి వెంకటేశ్వర్లు, లారీ అసోసియేషన్ అధ్యక్షులు తునం కృష్ణ, బచ్చు అశోక్, బత్తిని కృష్ణమూర్తి, శివయ్య, కోటేశ్వరరావు, వేణుధర్, నరసయ్య, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీఏ పల్లి మండలం మేడారం గ్రామములో లైన్స్ క్లబ్ ఆఫ్ వారి ఆధ్వర్యంలో యశోద హెల్త్ క్యాంప్

**దేవరకొండ ,పీఏ పల్లి జనవరి 24 (ప్రజా జ్యోతి)**

ఈరోజు పీఏ పల్లి మండలం మేడారం గ్రామములో లయన్స్ క్లబ్ ఆఫ్ పిఏ పల్లి వారి ఆధ్వర్యములో యశోద హాస్పిటల్ సౌజన్యముతో ఘనంగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్నిర్వహించారు .ఈ క్యాంప్ లో సుమారు గా 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రజా



ప్రతినిధులు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో కార్పొరేట్ హాస్పిటల్ వైద్యులచే క్యాంప్ లు నిర్వహించడం చాలా సంతోషం వెలిబుచ్చుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ పి ఏ పల్లి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ మెడికల్ క్యాంప్ లో కార్డియాక్. జనరల్ మెడిసిన్. జనరల్ పిజిషియన్ .ఆర్థోపెడిక్ ఆప్తోలజీ. గైనికానిక్.గ్యాస్ట్రో




ఎంట్రాలజీ.డాక్టర్ ల తో పాటు ఉచిత వైద్య పరీక్షలు .రక్త పరీక్షలు ఈ సి జి. టు డి కో.కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ గారు ప్రారంభించినారు ఈ ఉచిత వైద్య శిబిరాణికి దాతలు గా రంగారెడ్డి గూడెం గ్రామానికి చెందిన యెలుగూరి సైదిరెడ్డి–రామచంద్రమ్మ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారులు .యెలుగూరి చెన్నారెడ్డి.వెంకటరెడ్డి.మల్లారెడ్డి.రాంరెడ్డి.గార్లు దాతృత్వం వహించారు ఈ కార్యక్రమములో లయన్స్ క్లబ్ సెక్రటరీ గండూరి మార్కండయ్య లయన్స్ ట్రెజరరీ యెలుగూరి వెంకటరెడ్డి లయన్స్ జిఅ శ్రీనివాస్ సెక్రటరీ లకుమారపు మల్లయ్య గారు మేడారం గ్రామ సర్పంచ్ గొంగడాల వెంకటయ్య యాదవ్.ఎలుగూరి జయమ్మ భాస్కర్ రెడ్డి ,దేవాలయ కమిటీ చైర్మన్ వడ్డిరెడ్డి వెంకటరెడ్డి గార్లతోపాటు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్వాయి రంగారెడ్డి యెలుగూరి చెన్నారెడ్డి కేతావత్ మూనా సార్ కటిక నేని మాధవరావు వడ్లపల్లి చంద్రారెడ్డి బుడిగ బోయిన వెంకన్న గంజి వేణు. వీరమల్లు సతీష్ మంచాల బాబు విదియాల రాము కుర్నాల శ్రీనివాస్ గార్ల తో పాటు గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# స్కూల్ ఫీజులో 25శాతం రాయితీ




కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు



భూదాన్ పోచంపల్లి, జనవరి 23 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పురోహితుల ద్వారా నూతన చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వచనాలు అందించబడ్డాయి. 9వ, 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సామూహిక పాదపూజ కూడా నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా ఎస్సై భాస్కర్ రెడ్డి హాజరై పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లను పంపిణీ చేశారు. వసంత పంచమి సందర్భంగా ఈ నెల 31వ తేదీ వరకు ఉచిత అడ్మిషన్ ఫీజుతో పాటు స్కూల్ ఫీజులో 25 శాతం రాయితీ కూడా అందిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ వంగురి పాండు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విశ్వనాథం, డైరెక్టర్ స్వాతి, పాషా, నవీన్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో 32వ వార్డు నుండి కౌన్సిలర్ పోటీ చేయనున్న కాకునూరి మహేందర్



భువనగిరి, జనవరి 23(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపల్,పరిధిలోని 32వ వార్డు తారక రామ్ నగర్ నుండిభువనగిరినియోజకవర్గంఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్,రెడ్డి ఆశీస్సులతో వార్డు పెద్ద మనుషుల మరియు మహిళలు, యువకుల వార్డు ఓటర్ల దీవెనలతో కౌన్సిలర్ అభ్యర్థి గా పోటీ చేయుచున్నాను. నేను ఇక్కడే పుట్టిమీ మధ్య లోనే పెరిగాను.నేను వార్డు లో ఎవ్వరికి,ఎటువంటి అవసరం ఉన్న రాజకీయాలకు కుల మతాలకు అతీతంగా అందరికి మంచి చెడులో పాలు పంచుకున్నాను.వార్డు అభివృద్ధి లో భాగస్వామ్యం అయ్యాను.చదువుకున్న వ్యక్తిని లోక జ్ఞానం తెలిసిన వాడిని.వార్డు లో గడప గడప కు సుపరిచితుడిని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ద్వారా వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. ఎవ్వరు వచ్చిన ముందుండి వాళ్ళ పనులు చేశాను.వార్డు లో ఉండే ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ లు కుల పెద్ద మనుషులు మత పెద్ద మనుషులు అక్క చెల్లెల్లు యువత వార్డు ఓటర్లు మీరందరు కలిసి నన్ను 32వ వార్డు కౌన్సిలర్ గా భారీ మెజారిటీ గెలిపించాలని సవినయంగా మనవి చేయుచున్నాను.మనమందరం కలిసి,వార్డు ను అభివృద్ధి చేసుకుందాం.అవసరమైతే నా సొంత నిధులతో వార్డు అభివృద్ధి చేయడానికి సిద్ధం గా ఉన్నాను.దయచేసి ఒక్కసారి ఆశీర్వదించి గెలిపించండి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వంగాల నిరంజన్ రెడ్డి

హాలియా,జనవరి23(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్ ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ జిల్లా అనుముల మండలం పంగవానికుంట గ్రామ ఉప సర్పంచ్ వంగాల భాస్కర్ రెడ్డి ఎన్నికయ్యారు.ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు లావుడియా రాములు నాయక్ శుక్రవారం హైదరాబాద్ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ఉపసర్పంచ్ ల సంఘం చైతన్యానికి అభివృద్ధికి వ్యక్తిగత వివాదాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన వారు సంఘం బలోపేతానికి కృషి చేయాలి పిలుపునిచ్చారు.రాష్ట్రస్థాయి పదవి దక్కడం పట్ల అనుముల మండలం నల్లగొండ జిల్లా ఉపసర్పంచులు హర్షం వ్యక్తం చేశారు.తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రమావత్ దినేష్ నాయక్,కంచర్ల రంజిత్ రెడ్డి, గగ్గినపల్లి విద్యాసాగర్ రెడ్డి, కట్టెబోయిన కోటేష్ పాల్గొన్నారు.



## క్రిష్ణవేణి పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు.

రామన్నపేట 23 ప్రజా జ్యోతిమండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి పుట్టిన రోజును పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో పురోహితుల సమక్షంలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ,గౌరీ పూజలు నిర్వహించిన అనంతరం పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె.వి. ఎన్ ఎస్ మణి, ఉపాధ్యాయులు రషీద్, మురళి, మల్లేష్, శ్రీనివాస్, అలీం, ఉమారాణి, పూనం, వినోద, లావణ్య, మహాలక్ష్మి, ఫారియా, లక్ష్మీదేవి, శ్రావణి, మాధవి, విజయలక్ష్మి, కరుణ , మమత, శైలజ తదితరులు పాల్గొన్నారు .



# హాలియా మున్సిపల్ కమిషనర్ గా శ్రీనివాస్ రెడ్డి

హాలియా,జనవరి23(ప్రజా జ్యోతి) హాలియా మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి పదవి బాధ్యతలు శుక్రవారం చేపట్టారు.మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల్లో




భాగంగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు జరిగాయి.ఇందులో భాగంగా హాలియా గ్రేడ్ 3 మున్సిపల్ కమిషనర్ గా ఖమ్మం జిల్లా ఎద్దులాపురం మున్సిపాలిటీలో విధులు నిర్వహించన శ్రీనివాస్ రెడ్డి హాలియా మున్సిపల్ కమిషనర్ గా బదలిపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన యం.రామదుర్గా రెడ్డి ఖమ్మం జిల్లా కల్లూరు మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు. పదవి బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్ కు మున్సిపల్ కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. పారిశుధ్యం డ్రైనేజీ వ్యవస్థ తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని నూతన కమిషనర్ తెలిపారు.మరో రెండు మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానున్న సందర్భంగా కమిషనర్ల బదిలీల ప్రక్రియ అనివార్యమైంది.

# విలేఖరి నాగభూషణం కుటుంబాన్ని పరామర్శించిన సిద్ధార్థ

**మిర్యాలగూడ, జనవరి 23,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణానికి చెందిన 999టీవి రిపోర్టర్ నల్లగంతుల నాగభూష ణం కుటుంబాన్ని శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థ పరామర్శించారు. గురువారం రాత్రి నాగభూషణం తల్లి మల్లమ్మ వయోభారంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు



అతని ఇంటికి వెళ్లి మల్లమ్మ పార్థివదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. నాగభూషణం కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగాఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, మగ్గం పాషా, వింజం శ్రీధర్,మాజీద్, చాంద్ పాషా, కుర్ర చైతన్య, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండి షోయబ్, ఎర్రమళ్ళ దినేష్, రేబెల్లి లోహిత్, శ్రీజ, పూనాటి లక్ష్మీనారాయణ, దోనేటి సైదులు,కోల రామస్వామి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ప్రజ్ఞ హైస్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**మునగాల జనవరి 23 (ప్రజా జ్యోతి):**

మునగాల మండల కేంద్రంలోని న్యూ ప్రజ్ఞ హైస్కూల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జ్ఞానం, విద్యకు అధిదేవత అయిన సరస్వతీ మాత ఆశీర్వాదాలు విద్యార్థినీ విద్యార్థులకు, వారి కుటుంబ సభ్యులకు, గురువులకు లభించాలని ఆకాంక్షించారు. సరస్వతి మాత బుద్ధిని ప్రకాశింపజేసి, ఏకాగ్రతను పెంపొందించి, సత్యమైన విద్యా మార్గంలో మనల్ని నడిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా పాఠశాలలో ప్రవేశం పొందిన బాలబాలికలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు సరస్వతీ మాతకు పూజలు నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు మరింత శోభను చేకూర్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**బిజెపి పార్టీ జాతీయ నాయకులు డాక్టర్ కే లక్ష్మణ్**

ఆలేరు జనవరి 23( ప్రజా జ్యోతి)దేశంలో 60 శాతం యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని అలాంటి చెడు అలవాట్లకు పోకుండా నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిచేందుకు ముందున్నాడని బిజెపి జాతీయ నాయకులు డాక్టర్ కే లక్ష్మణ్, ఖేల్ సంసాద్ మహోత్సవ భువనగిరి పార్లమెంటు కన్వీనర్ మనోహర్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉట్కూర అశోక్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్, రాష్ట్ర




కార్యవర్గ సభ్యులు మల్లేశం, పడాల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి అచ్చయ్య, టౌన్ అధ్యక్షుడు గంగేష్, మల్లారెడ్డి, కృష్ణ మహిళా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర, చిరిగే శ్రీనివాస్, వడ్డెమాను నరేందర్, సముద్రాల కల్పన పాల్గొన్నారు

# నర్సింహాపురంలో 25న ఉచిత నేత్ర వైద్య శిబిరం -- పోస్టర్ ఆవిష్కరణ

**మునగాల జనవరి 23 (ప్రజాజ్యోతి):--**

మునగాల మండలంలోని నర్సింహాపురం గ్రామంలో ఈ నెల 25వ తేదీ ఆదివారం నిర్వహించనున్న ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం పోస్టర్?ను శుక్రవారం మునగాల ఎంపీడీవో కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ శిబిరాన్ని స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ ఆధ్వర్యంలో, శ్రీ కోదండరామ స్వామి సేవా సమితి సౌజన్యంతో నర్సింహాపురం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించనున్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ యామిని, స్థానిక ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. వారు మాట్లాడుతూ, కంటి సమస్యలు ఉన్న వృద్ధులు, కనుగుడ్డ పొర ఉన్న వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరమైన వారికి సూర్యాపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారని తెలిపారు.



ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు ప్రజల ఆరోగ్య భద్రతకు ఎంతో దోహదపడతాయని, ఇతర గ్రామాల సర్పంచులు కూడా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ శైలజ, విజయరాఘవపురం, నర్సింహాపురం పంచాయతీ కార్యదర్శులు ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మరణం లేని యోధుడు నేతాజీ.!

హాలియా,జనవరి23(ప్రజా జ్యోతి)మాటలతో కాకుండా పోరాటంతోనే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మిన నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు హాలియా పట్టణంలో శుక్రవారం వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిది గా మండల విద్యాధికారి ముచ్చర్ల శీనయ్య హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు నేతాజీ అని కొనియాడారు.నేతాజీ జయంతిని భారత ప్రభుత్వం పరాక్రమ దివస్ గా పాటిస్తూ ఆయన దేశభక్తిని ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా చేసిన



సాయుధ పోరాటాన్ని స్మరించుకున్నారు.కార్యక్రమంలో గుర్రం ప్రభాకర్ రెడ్డి,నోముల నరేష్,మారం రవీందర్,చింటూ, పాపారావు,కోటి,సం దీప్,మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల మధ్య భక్తిశ్రద్ధలతో మాంటిసోరి ప్రైమ్ స్కూల్లో వసంత పంచమి వేడుక

**మునగాల జనవరి 23 (ప్రజాజ్యోతి):**

వసంత పంచమి వేడుకల సందర్భంగా శుక్రవారం మునగాల మండలం ఆకుపాముల గ్రామ శివారులో గల మాంటిసోరి ప్రైమ్ స్కూల్లో విద్యకు అధిదేవత అయిన సరస్వతీ దేవికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు, యాజమాన్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ సందర్భంగా సరస్వతీ మాతకు పుష్పార్చనలు, దీపారాధనలు నిర్వహించి విద్యార్థులకు జ్ఞానం, విజ్ఞానం, సద్బుద్ధి ప్రసాదించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సంప్రదాయ




వస్త్రధారణలో పాల్గొని పూజా కార్యక్రమాలకు శోభను చేకూర్చారు. వేదమంత్రోచ్చారణల మధ్య జరిగిన పూజలు పాఠశాల ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సరస్వతీ మాత ఆశీస్సులతో విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, క్రమశిక్షణతో పాటు నైతిక విలువలు అలవర్చుకోవాలని సూచించారు. విద్య అనేది కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను కూడా పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వసంత పంచమి వేడుకలు పాఠశాలలో ఘనంగా జరగడంతో విద్యార్థుల్లో నూతనోత్సాహం నెలకొంది.

# రాజకీయ కక్షసాధింపుతోనే హరీష్ రావు, కేటీఆర్‌పై సిట్ దర్యాప్తు

**బొగ్గు స్కాంపై సిట్ లేదా సీబీఐ దర్యాప్తుకు ఆదేశాలు ఇవ్వాలి**

**మునగాల పట్టణ అధ్యక్షులు ఉడుం కృష్ణ**

మునగాల జనవరి 23 (ప్రజా జ్యోతి):?ఎన్నికల ముందు రాజకీయ కక్షసాధింపులో భాగంగానే బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, కేటీఆర్‌లపై సిట్ దర్యాప్తు చేపట్టారని బీఆర్ఎస్ మునగాల పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ ఆరోపించారు. మునగాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత రెండేళ్లుగా ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయలేని అసమర్థ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు దర్యాప్తుల పేరుతో బీఆర్ఎస్‌పై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో నిజంగా అవినీతి నిరోధకతపై చిత్తశుద్ధి ఉంటే బొగ్గు స్కాంపై వెంటనే సిట్ లేదా సీబీఐ దర్యాప్తుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని దర్యాప్తులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, అమలు చేయని ఎన్నికల హామీలపై బీఆర్ఎస్ ప్రజా పోరాటాలకు సిద్ధమని తెలిపారు. రాజకీయ కక్షసాధింపు చర్యలపై ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని ఉడుం కృష్ణ స్పష్టం చేశారు.



# చేనేత కార్మికులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన బలం

### ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి



ఆలేరు జనవరి 23 (ప్రజా జ్యోతి)చేనేత కార్మికులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన బలమని వారి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చేనేత వృత్తిని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో చేనేత రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమం



కు వారు హాజరై మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లో నేతన్న రుణమాఫీ పథకం కింద 362 మంది చేనేత కార్మికులకు రెండు కోట్ల 69 లక్షలు సమర్పించడం జరిగిందన్నారు. అందులో ఆలేరు పట్టణంలో 151 యొక్క మంది చేనేత కార్మికులకు 110 కోట్లు అందించామన్నారు. నేతన్నకు బీమా పథకం కింద ఆలేరు నియోజకవర్గం లో ఇప్పటివరకు చేనేత మర మగ్గంలో 22 57 కార్మికులు నమోదు కాపాడినారన్నారు. ఇప్పటివరకు చనిపోయిన కార్మికులు 52 మంది వారి యొక్క నామినీలకు ఒక కోటి ?60 లక్షలు నిధులు విడుదల చేయబడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జౌళి శాఖ డి శ్రీనివాస్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, తాసిల్దార్ ఆంజనేయులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఎజాస్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, పట్టణ మహిళా అధ్యక్షురాలు పాము అనిత, చింతగింది మురళి, చిక్క శ్రావణ్ కుమార్, రామ రుషి ,శ్రీధర్ ,నరేందర్ ,వెంకటేష్ ,పద్మా, సత్యనారాయణ ,మల్లేశం పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను చిదిమేస్తున్నాయి

### వాహనదారులు నియమాలు తప్పక పాటించాలి: ఎస్సై క్రాంతి కుమార్



తుంగతుర్తి, జనవరి 23,(ప్రజా జ్యోతి):రోడ్డు ప్రమాదాలు ఎన్నో కుటుంబాలను చిదిమిస్తున్నాయని తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ పేర్కొన్నారు. రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా మహోద్యమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గ్రామ గ్రామాన రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... వాహనదాల నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని ఆయన అన్నారు. గ్రామ గ్రామాన ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసులో అఖిలపక్ష సమావేశం



మునగాల జనవరి 23 (ప్రజా జ్యోతి):?మునగాల మండల కేంద్రంలోని గ్రంథాలయంలో కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనపై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులు వేల్పుల సురన్న, బొర్ర భిక్షపతి మాదిగ మాట్లాడుతూ, కోదాడలో జరిగిన రాజేష్ లాకప్ డెత్ ఘటనలో అప్పటి డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సూర్యాపేట ఎస్పీ నరసింహా పాత్ర ఉందని ఆరోపించారు. ఎలాంటి ఫిర్యాదు లేకుండా రాజేష్‌ను అక్రమంగా అదుపులోకి తీసుకున్న విషయాన్ని అధికారులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఈ ఘటనపై డీఎస్పీని ఏ3 గా, ఎస్పీని ఏ4 గా కేసులో చేర్చాలని, డీఐజీ లేదా ఐజీ స్థాయి అధికారితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించాలని, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి మౌనం వీడాలని కోరారు. ఫిబ్రవరి 5న జరిగే కలెక్టరేట్ మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి



### ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

ఆలేరు జనవరి 23 (ప్రజా జ్యోతి)మున్సిపల్ సిబ్బంది అందరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు. అనంతరం సిబ్బంది కమిషనర్ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జగన్మోహన్, జూనియర్ అసిస్టెంట్ ,వార్డు సభ్యులు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వసంత పంచమి వేడుకలు..

హాలియా,జనవరి23(ప్రజా జ్యోతి) చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినం సందర్భంగా పాఠశాలలు ఆలయాల్లో తల్లిదండ్రులు భక్తులతో కిటకిటలాడాయి. వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని తల్లిదండ్రులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. శుక్రవారం హాలియా పట్టణంలో సంచార తెగల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో వెనుకబడిన గిరిజన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు నూతన వస్త్రాలు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎండిఓ సుజాత మండల విద్యాధికారి ముచ్చర్ల సీనయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి చదువుకొని భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సునీర్,గుర్రం ప్రభాకర్ రెడ్డి,నోముల నరేష్, మారం రవీందర్,శివ నారాయణ, గార్లపాటి శోభ,స్వాతి,భాగ్య తదితరులు పాల్గొన్నారు.



### మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి

ఆలేరు జనవరి 23 (ప్రజా జ్యోతి)ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి స్వల్ప అనారోగ్యంతో ఆస్పత్రులు చికిత్స పొందుతున్న విషయం మాజీ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తెలుసుకొని శుక్రవారం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పైల శేఖర్ రెడ్డి, గ్యాదర్ కిషోర్, భాస్కర్ రావు ,నోముల భగత్ ,రవీంద్ర కుమార్, నరసింహారెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### క్రీడాకారులకు బహుమతులు అందజేత

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరు జనవరి 23( ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్ర లో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు ఇటీవల నిర్వహించగా గెలుపొందిన క్రీడాకారులకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎజాస్, బజరంగ్ యూత్ అధ్యక్షులు సాయి, వెంకటేష్, మహేష్ ,వంశీనాథ్ ,రాజు, సందీప్ ,శరత్, రాకేష్ తదితరు పాల్గొన్నారు.



## ఆత్మకూర్‌లో ఆలేరు నియోజకవర్గ కబడ్డీ క్రీడోత్సవాలు ప్రారంభం

ఆత్మకూర్ ఎం జనవరి 23 (ప్రజా జ్యోతి) ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవాల భాగంగా, ఆలేరు నియోజకవర్గ స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు ఆత్మకూర్?లో ఘనంగా ప్రారంభించబడ్డాయి. విశిష్ట అతిథి రాజ్యసభ సభ్యుడు కే.లక్ష్మణ్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక ఆరోగ్యం, మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తాయని, విద్య ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు,సర్పంచులు, మండల,రాష్ట్ర క్రీడా కన్వీనర్లు నేతాజీ శివాజీ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవంలో పాల్గొననున్న బీజేపీ నేతలకు మోత్కూరు ఘన స్వాగతం

మోత్కూరు, జనవరి 23 (ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు మోత్కూరు నుంచి తిరుమలగిరి వెళ్తున్న బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా పార్టీ అధ్యక్షులు, డాక్టర్ కె. లక్ష్మణ్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌లకు మోత్కూరు ఘన స్వాగతం లభించింది. భారతీయ జనతా పార్టీ మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద వీరిని శాలువాలతో సన్మానించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్ గుప్తా, పోచం సోమయ్య, ఎడ్ల రాము పాల్గొన్నారు. అలాగే పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్, మరాటి విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జినకల దశరథ్‌తో పాటు చేకూరి మల్లేష్, బద్ద మహేందర్ రెడ్డి, వంగాల శ్రీనివాస్, బీసు మధు గౌడ్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూ, ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

# వ్యవసాయం ఒక విజ్ఞానం...

**సతీ సమేతంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులు**

**100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాల శంకుస్థాపన**

**రెండు కోట్ల 47 లక్షల రూపాయల వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ అందచేత**

**స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు చెక్ అందచేత**

**జనం మెచ్చిన నాయకుడు ఉత్తమ్.... గవర్నర్**

**కృష్ణ ,గోదావరి నది జలాలలో ఒక చుక్క నీటి వాటాను కూడా వదులుకొం...నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యం....ఉత్తమ్**

**రానున్న రోజుల్లో ఐటీ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుంది... వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హుజూర్ నగర్, జనవరి 23 (ప్రజా జ్యోతి)**

:వ్యవసాయం ఒక విజ్ఞానమని ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు. దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించి లబ్ధిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్ నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల



నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డిరాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85% మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మట్టపల్లి అభివృద్ధికి తన వంతు శాయ శక్తుల ఇదివరకే కృషి చేశానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. హుజూర్నగర్ నుండి మట్టపల్లి వరకు 80 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, గతంలో 50 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించామని చెప్పారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావురాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా



మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవేర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు. పాల్గొన్నారు.



# మునుగోడు నియోజకవర్గంలో మద్యం యుద్ధం...

### ప్రజలపై ప్రేమతో నా...!
### ప్రభుత్వంపై కక్షతో నా...!?
### మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తీరుపై రాష్ట్ర వ్యాప్త చర్చ..!
### సంస్థాన్ నారాయణపురం మండలంలో వైన్ షాపుల వద్ద టెన్షన్ టెన్షన్..
### సంస్థాన్ నారాయణపురం మండలంలో 10 గంటలకు షాపులు ఓపెన్ చేసి కాపలాగా ఉన్న ఆబ్కారి శాఖ వైన్స్ యజమానులు, ఆబ్కారి పోలీసులతో ఎమ్మెల్యే అనుచరుల వాగ్వాదం

సంస్థాన్ నారాయణపురం, జనవరి 23, (ప్రజాజ్యోతి) : అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్యం అమ్మకాల కట్టడి పేరుతో వైన్ షాపులను మూసి వేస్తూ మరో మారు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నారు. అధికార పార్టీలో ఉంటూ ప్రతిపక్ష ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహార శైలి పై సర్వత్ర రాష్ట్రంలో చర్చ కొనసాగుతున్నది. తనకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వరు అంటూ ప్రశ్నించి, అవసరమైతే ఉప ఎన్నికను తెస్తానని హెచ్చరికలు చేసి రాష్ట్రంలో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి పదవి అభివృద్ధి నిధులు సీఎం రేవంత్ రెడ్డికేనా అంటూ ప్రశ్నించి చర్చను లేవనెత్తారు. నిరుద్యోగులకు, త్రిబుల్ ఆర్ రోడ్డు ను వ్యతిరేకిస్తూ ప్రభుత్వంతో యుద్ధానికి దిగి చర్చనీయాంశమయ్యారు. ఇలా గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉంటూ ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ సంచలనంగా మారుతున్నారు. మళ్లీ ఇటీవల వైన్ షాపుల మద్యం అమ్మకాలకు సమయపాలన పాటించాల్సిందే అంటూ మరో మారు చర్చను లేవనెత్తారు. రాష్ట్ర



ప్రభుత్వం ఆదాయ మార్గం కోసం, సంక్షేమ పథకాల అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా మద్యం పాలసీని అమలు చేస్తుండగా, మునుగోడు నియోజకవర్గంలో మాత్రం తాను పెట్టిన మద్యం పాలసీనే అమలు చేయాలంటూ రాజగోపాల్ రెడ్డి వైన్స్ యజమానులకు ప్రత్యేకంగా హుకుం జారీ చేస్తున్నారు. తాను చెప్పిన విధంగానే సమయపాలన పాటిస్తూ మద్యం అమ్మకాలను చేపట్టాలంటూ వైన్స్ లపై తన అనుచర కాంగ్రెస్ నేతలతో దాడులు చేయిస్తున్నారు. లేదంటే షాపులను నడవనిచ్చేది లేదంటూ హెచ్చరికలు జారీ చేయిస్తున్నారు. ప్రతినిత్యం మధ్యాహ్నం ఒకటి గంటలకు షాపులు ఓపెన్ చేయాలని, సాయంత్రం 6 గంటలకు సిట్టింగ్ రూములను ఓపెన్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది తాను ప్రజల ఆరోగ్యం కోసం నియోజకవర్గంలో అమలు చేయడానికి ప్రత్యేకంగా నిర్ణయించినట్లుగా వైన్స్ యజమానులకు తేల్చి చెబుతున్నారు. లేదంటే షాపులను నడవనిచ్చేది లేదని తన అనుచరులతో బలవంతంగా షాపులను మూసివేయించడం, దాడులు చేయడం హెచ్చరికలు చేయడం వంటి వాటికి పాల్పడుతూ ప్రత్యేక వైన్స్ పాలసీని అమలు చేస్తూ ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అసలు అధికార కాంగ్రెస్ పక్షమా లేక ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేనా అనే విధంగా వ్యవహరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిపోయారు. ఇదంతా రాజగోపాల్ రెడ్డి ప్రజల ఆరోగ్యంపై ప్రేమతోనే చేస్తున్నాడా..!? లేక మంత్రి పదవి రాలేదని అక్కస్సుతో ప్రభుత్వాన్ని బెదిరిస్తున్నారా అని ప్రజలు రాజకీయ పార్టీల నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చౌటుప్పల్ మండలంలో మున్సిపాలిటీ ఎన్నికలు ఉన్నాయని అక్కడ ఎన్నికల తర్వాత బంద్ చేయిస్తామంటూ ఎమ్మెల్యే అనుచర నేతలు వివరిస్తుండడంతో అక్కడ ప్రజలది ఆరోగ్యం కాదా, ఎన్నికల్లో విచ్చలవిడిగా వారితో తాగించడానికేనా, ఎమ్మెల్యే తన అవసరాల కోసం తన విధానాన్ని అమలు చేస్తున్నారా..? అంటూ కొందరు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. షాపులకు ఆబ్కారి శాఖ కాపలా..యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని మూడు వైన్ షాపుల వద్ద శుక్రవారం ఆబ్కారి శాఖ పోలీసులు కాపలాగా నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సంస్థాన్ నారాయణపురం మండలంలో శుక్రవారం వైన్ షాప్ల వద్ద ఆందోళనకర వాతావరణం నెలకొన్నది. గురువారం మండలంలోని వైన్ షాపుల ను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అనుచరుల కాంగ్రెస్ నేతలు బెదిరించి, బలవంతంగా షాపులను ఒంటిగంట వరకు మూసి వేయించారు. ఈ విషయాన్ని ఆబ్కారి శాఖ అధికారులకు తెలపడంతో శుక్రవారం ఆ శాఖ పోలీసులు 10 గంటలకు దగ్గరుండి వైన్స్ షాపులను, సిట్టింగ్ రూములను ఓపెన్ చేయించారు. షాపులకు కాపలాగా అక్కడే నిలబడ్డారు. విషయం తెలుసుకున్న రాజగోపాల్ రెడ్డి అనుచరులు 12 గంటల 20 నిమిషాల ప్రాంతంలో అక్కడికి చేరుకొని ఆబ్కారి శాఖ




అధికారులతో వైన్ షాపు యజమాలతో వాగ్వివాదానికి దిగారు. మా ఎమ్మెల్యే నిర్ణయించినట్లుగానే షాపుల యజమానులు సహకరించాలని లేదంటే గ్రామ మహిళలతో షాపుల ముందు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్లను వేసి వైన్ షాపులను పెట్టి నడిపిస్తున్నామని, ఎమ్మెల్యే చెప్పినట్లుగా తాము షాపులను నడిపిస్తే తీవ్రంగా నష్టపోతామంటూ యజమానులు వివరించారు. లక్షల రూపాయలు వెచ్చించి షాపులను నిర్వహిస్తున్నామని తమకు జరిగే నష్టాన్ని ఎవరు భరిస్తారని ఎదురు ప్రశ్నించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అమలు చేయాలనుకుంటున్న నిబంధనలను తమకు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించాలని, తాము చెల్లించే పన్నుల్లోనూ మినహాయింపులు ఇప్పించాలని వారు వచ్చిన నేతలను డిమాండ్ చేశారు.

### ప్రభుత్వ నిబంధనలను అమలు చేస్తాం..
### ఆబ్కారి సీఐ బాలాజీ నాయక్

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే తాము వైన్స్ షాపులను నడిపిస్తామని ఎక్సైజ్ రామన్నపేట సిఐ బాలాజీ నాయక్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అనుచరులకు స్పష్టం చేశారు. ప్రత్యేకంగా మునుగోడు నియోజకవర్గానికి మద్యం పాలసీ అంటూ ఉండదన్నారు. వైన్స్ షాపు యజమానులు ఉదయం 10 గంటలకు షాపులు తెరవకుంటే చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. షాపులను తెరవకుండా అడ్డుపడితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్డుకున్న వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు జరిగే మద్యం పాలసీనే మునుగోడు లోను అమలు చేస్తామని, ఇక్కడ ప్రత్యేక పాలసీ అంటూ ఏమీ ఉండదని వివరించారు. మొత్తానికి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వైన్ షాపుల వద్ద టెన్షన్ వాతావరణం నెలకొన్నది. మరి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తను అనుకున్న విధంగా మద్యం పాలసీని మునుగోడులో అమలు చేస్తారా ..? లేక ప్రభుత్వ నిబంధనలకే కట్టుబడి మౌనం వహిస్తారా అన్నది వేచి చూడాల్సిందే.

# ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలే లక్ష్యం

నాంపల్లి, జనవరి ,23(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు అధ్యాపకుల సమావేశం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్ రావు, అధ్యాపకులు తల్లిదండ్రులతో కలిసి విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, క్రమశిక్షణ, పరీక్షల సిద్ధతపై విస్తృతంగా చర్చించారు. రాబోయే ఇంటర్ పరీక్షలకు విద్యార్థులు ఎలా సిద్ధమవ్వాలి,




చదువులో నాణ్యత పెంచుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తల్లిదండ్రుల సహకారం ఎంత ముఖ్యమో ఈ సందర్భంగా వివరించారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లభించే సదుపాయాలు, నాణ్యమైన బోధన, ఫలితాలపై తల్లిదండ్రులకు స్పష్టత ఇచ్చారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు--అధ్యాపకుల సమన్వయం ఎంతో అవసరమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సమావేశం విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకు దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి సంగమం సొసైటీ చైర్మన్ ఈద శేఖర్ సామాజిక వేత్త కర్నాటి శ్రీహరి, కళాశాల అధ్యాపకులు వెంకన్న, రజినీకాంత్, శ్రీనివాస్, శిరీష, సైదులు, బ్రహ్మచారి, మహేశ్వర్ రెడ్డి, మధుసూదన్, లోకేష్, సృజన్ కుమార్, రజియా బేగం పాల్గొన్నారు.

# రాంనగర్ కాలనీ 10వ వార్డు రోడ్డు మరమ్మత్తులు

**ఆత్మకూర్ ఎం జనవరి 23 (ప్రజా జ్యోతి)**

ఆత్మకూరు గ్రామంలో రాంనగర్ కాలనీ 10వ వార్డు రోడ్డులో గంగారపు చంద్రయ్య ఇంటివద్ద రోడ్డు పాడయిన కారణంగా కాలనీ వాసులకు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాలనీ వాసుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని,సర్పంచ్ చొరవతో వార్డు సభ్యులు గట్టు విశాల్ రోడ్డు మరమ్మత్తులు చేశారు. వార్డు సభ్యులు,ఈ చర్య ద్వారా ప్రజల భద్రత కై రహదారి బాగు చేయడం వార్డులో ఉన్న ప్రజలందరూ సర్పంచ్ కు వార్డు నంబర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# రాజ్యాంగబద్ధంగా చట్టం అందరికీ సమానమే



చింతలపాలెం, జనవరి 23 (ప్రజా జ్యోతి): రాజ్యాంగబద్ధంగా చట్టం అందరికీ సమానమేనని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గొల్లపూడి రాకేష్ కుమార్ మాదిగ అన్నారు. శుక్రవారం చింతలపాలెం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసులో నిందితులు పోలీసులేనని ఆరోపించారు. ఈ ఘటనపై సీబీఐతో విచారణ జరిపించాలని, రాజేష్ మృతి కి కారణమైన ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి, సంబంధిత డీఎస్పీ, ఎస్పీలపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే ఈ నెల 30న చింతలపాలెం మండల కేంద్రంలో నిర్వహించనున్న అఖిలపక్ష నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల నుంచి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అఖిలపక్ష నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాల చంద్రుడు, చిలక ఏసు, కొండలు, గోపి, రామారావు, బీజేపీ నాయకులు లింగరాజు యాదవ్, వెంకటేశ్వర్లు, కిషోర్, సిపిఐ మండల కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల చదువుకు వసంత పంచమి శుభారంభం

నాంపల్లి, జనవరి,23(ప్రజా జ్యోతి): చిన్నారుల జీవితంలో తొలి విద్యారంభానికి వసంత పంచమి అత్యంత శుభకరమని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని స్థానిక




గాంధీజీ ఇంగ్లీష్ మీడియా పాఠశాలలో మరియు తుమ్మలపల్లి అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ అకిటి ప్రమీల ఆధ్వర్యంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. సందర్భంగా వారు పిల్లలకు పలకలను అందించి అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు. సకల విద్య స్వరూపిణి పరాశక్తి జ్ఞానప్రదాయని సరస్వతి దేవి కృపా కటాక్షాలు విద్యార్థులపై ఉండాలని కోరుకున్నామని తెలిపారు. మండల ప్రజలందరికీ వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశం, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# తొగర్రాయి అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు.



కోదాడ రూరల్.జనవరి 23 ( ప్రజాజ్యోతి)

కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా అక్షరాభ్యాసం జరిగింది సకలవిద్యా స్వరూపిణి, పరాశక్తి జ్ఞానప్రదాయిని, శ్రీ సరస్వతీ దేవి

చదువుకునే పిల్లలకు, నిత్య జ్ఞాన సముపార్జన చేసే వారికి వసంత పంచమి చాలా ప్రత్యేకమైన శుక్రవారం మరింత ప్రత్యకతను తీసుకువచ్చాయి. ఈ రోజు చదవుల తల్లి సరస్వతి దేవిని పూజించడం వలన విద్యలో విద్యార్థులు, జ్ఞానంలో జ్ఞానాభిలాషులు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. జ్ఞనాన్ని సంపాదించడమే కాకుండా వసంతపంచమి రోజున విద్యార్థులు సరస్వతి దేవిని పూజించాలి. పిల్లలకు విద్యా పరంగా ఎంతో శుభప్రదమని చెబుతున్నారు. జ్ఞానాభివృద్ధి సులభం అవుతుంది. జీవితంలో విజయం సాధ్యమవుతుంది. సరస్వతి దేవత జ్ఞానం, కళ, సంగీతం, విద్య , విజ్ఞానానికి అదిష్ఠాన దేవత. ఆమె పుట్టిన రోజున అనగా వసంత పంచమి రోజున ఈ దేవతను ప్రత్యేకతంగా పూజలు చేస్తారు. అలా చేయడం వలన విద్యార్థులకు చదువులో ఉన్న ఆటంకాలు తొలగిపోతాయని. విద్యార్థులకు మంచిగా చదివేందుకు ప్రేరణ ఇవ్వడానికి సరస్వతి దేవతను పూజించడం ద్వారా వారు నూతన ఆశలు, శక్తిని పొందుతారు. ఈ కార్యక్రమంలో ఏఎన?ం ప్రమీల అంగన్వాడి టీచర్ సునీత, ఆయా కె.బొందమ్మ, ఆశ కార్యకర్త ఆర్. సైదమ్మ, గర్భిణీ స్త్రీలు ,బాలింతలు వారి పిల్లలు పాల్గొనిఈకార్యక్రమాన్నివిజయవంతం చేశారు.

# సరస్వతి విద్యాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

ఆత్మకూర్ ఎం జనవరి 23 (ప్రజా జ్యోతి)

వసంత పంచమి సందర్భంగా సరస్వతి విద్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదశ్రీ









పండితులు శ్రీ కార్తీక్ శర్మ గారు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వసంత పంచమి విశిష్టతతో పాటు సరస్వతి దేవి గొప్పతనాన్ని చిన్నారుల తల్లిదండ్రులకు ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య మాట్లాడుతూ విద్య వలన విజ్ఞానం, చైతన్యం కలుగుతాయని, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే.ఐలయ్య ఉపాధ్యాయులు చెరుకు విష్ణు సుధాకర్, యాసిన్, లలిత, సంతోష్, మహేశ్వరి, ఉపేంద్ర, సంధ్య, మాధవి, గంగలక్ష్మి, రేణుక, కృష్ణవేణి, లావణ్యలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను సన్మానించిన గిరిజన మాజీ ప్రజా ప్రతినిధులు

**పాలకవీడు, జనవరి 23(ప్రజా జ్యోతి):**

హుజూర్ నగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించేందుకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ ను నియోజకవర్గానికి చెందిన పలువురు గిరిజన మాజీ ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. గిరిజన సాంప్రదాయానికి ప్రతీక అయిన తలపాగా చుట్టి సత్కరించారు. గవర్నర్ తో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి ఉత్తమ్, బి ఎల్ ఆర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లకు కూడా తలపాగ చుట్టి సత్కరించారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు మాలోత్ మోతిలాల్ నాయక్, మంజు నాయక్, మాలోతు సాయమ్మ, మాలోత్ బుజ్జి, భీముడు తదితరులు ఉన్నారు.




# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

**నాంపల్లి, జనవరి,23(ప్రజా జ్యోతి)**

:మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో పొగాకు నగేష్ పూరి గుడిసె విద్యుత్ షాక్ కు గురై పూర్తిగా దగ్ధమైన విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న బిఆర?స్ పార్టీ యువ నాయకులు వట్టి లింగస్వామి సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు,రూ. 5000 నగదు తక్షణ సాయం కింద అందించడం జరిగింది. కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని అదేవిధంగా అధికారులు స్పందించి వారికి ఆర్థికంగా చేయూతను అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాగర్ల యాదయ్య, బిఆర?స్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి యాదగిరి రెడ్డి, వీరమల్ల భిక్షం, బచ్చనబోయిన రాములు, ఉడుత పర్వతాలు, బచ్చనబోయిన సత్తయ్య, గుణబోయిన యాదయ్య, ఎరుకల సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి కోమటిరెడ్డి సహకారంతో అన్ని డివిజన్ల అభివృద్ధికి కృషి

## మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల

## 34వ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నల్లగొండ టౌన్ జనవరి 23 (ప్రజా జ్యోతి)**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో అన్ని డివిజన్లను అభివృద్ధి చేయడం జరుగుతుందని నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి లు అన్నారు.శుక్రవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 34వ





డివిజన్ లక్ష్మీ బాలాజీ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు వారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రూ.2,200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా ఇప్పటికే కొన్ని అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లోని 48 డివిజన్ లు ఉండగా వాటిలో అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.సమస్యలు లేని డివిజన్లుగా తీర్చిదిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు.నల్లగొండ మున్సిపాలిటీనీ కార్పొరేషన్ గా చేయడంతో మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ ప్రసాద్, కంచర్లకుంట్ల వెంకట్ రెడ్డి, గార్లపాటి యాదగిరి రెడ్డి, సత్యనారాయణ గౌడ్,దండంపల్లి యాదయ్య,ఉపేందర్ రెడ్డి,సదాలక్ష్మి, రేవతి, చారి,ఊట్కూరు అంజిరెడ్డి, నరేందర్, మాదగొని దశరథ తదితరులు పాల్గొన్నారు.

# గంధం మహోత్సవాన్ని ప్రారంభించిన మంత్రి ఉత్తమ్

## జన సంద్రంగా మారిన జాన్ పహాడ్ దర్గా ప్రాంగనం

## అడుగడుగున పోలీస్ పహారా

**పాలకవీడు, జనవరి 23(ప్రజా జ్యోతి):**

పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సహాల్లో రెండోరోజు ఉర్సె షరీఫ్ లో భాగంగా గంధం మహోత్సవ కావడంతో దాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు రావడంతో దర్గా ప్రాంతమంతా జనసంద్రంతో మారింది. దర్గా వక్ఫ్ బోర్డు, దర్గా ముజవర్లు, కాంట్రక్టర్లు తెచ్చిన గంధన్ని దర్గా సమీపంలోని చందన్ ఖాన్ లో పెట్టి, వక్ఫ్ బోర్డు నుంచి తెచ్చిన గంధన్ని ముజావర్లు మత పెద్దలతో భారీ నీటిపారుదల శాఖ పౌర సరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ నరసింహ,స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ,వివిధ శాఖలా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించా రు. గంధన్ని గుర్రంపై పెట్టి జానపహాడ్ దర్గా చు టుపక్కల గ్రామలైన జానపహాడ్, కల్మెట్ తండా, చెర్వుతండా ల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు. చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లిన గంధం బిందెలను తాకెందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రయత్తించారు. ఈ గంధన్ని తాకితే అష్టశ్వర్యలు కలిసివస్తాయని, భూతప్రేత పిశాచాలు తొలిగిపోతాయని భక్తుల నమ్మకం, గ్రామాల్లో తిప్పుకొని వచ్చినగంధాన్ని ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేసి దర్గాలోని బాబా సమాధులపై ఎక్కించారు.





## దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఉత్తమ్..

దర్గాలో ప్రత్యేక పూజలు చేసి గంధం మహోత్సవం లో పాల్గొన్న భారీ నీటిపారుదల, పౌర సరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ నరసింహ లు ఉన్నారు.

## లక్షకు పైగా హాజరైన భక్తులు

ఉర్సు ఉత్సవల్లో రెండో రోజు ఉర్సీ షరీఫ్ లో భాగంగా గంధం ఊరేగింపు కావడం, తెలుగు రాష్ట్రల నుంచి భక్తులు గురువారం రాత్రి దర్గాకు చేరుకున్నారు. శుక్రవారం ఉదయం నుంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చినా భక్తులతో దర్గా ప్రాంతంలోని వీ ధులన్నీ జనసంద్రంతో నిండిపోయాయి. గతంలోమొక్కుకున్న మొక్కులు చెల్లించుకునేదుకు భక్తులు మేకపోతులు పొట్టేళ్లతో కందూరు చేసి మొక్కులు సమర్పించుకున్నారు. దర్గా పక్కనేనున్న నాగులపుట్టకు, పాలు, గుడ్లు, పూలు వేసి కొబ్బరికాయలు కొట్టి మహిళలు మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రజలకు అందుబాటులో మెడికల్ క్యాంపు..

పాలకీడు మండల వైద్య అధికారి ఆధ్వర్యంలో ఉర్సు కు వచ్చిన భక్తులకు ఏమైనా ప్రమాదం జరిగిన వెంటనే వైద్య సేవలు అదించడం కోసం వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది.

## 500 మందితో పోలీస్ బందోబస్త్

దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి అవంచనియా సంఘటనలు జరగకుండా అదనపు ఎస్పీ, రవీందర్ రెడ్డి సిఐలు, ఎస?, లు 500 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్త నిర్వహించారు. దర్గా ప్రాంతంలో మైకుల ద్వారా సమాచారాన్ని ప్రజలకందిస్తూ వారిని అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కమలాకర్, ఎంపీడీఓ లక్ష్మి,మాజీ ఎంపీపీ గోపాల్, మాజీ జడ్పీటీసీ బుజ్జి మోతిలాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి మహా కుంభాభిషేకం

## 1080 కలశాలతో రధోత్సవం,అన్న ప్రసాద వితరణ

## పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ దంపతులు

**మిర్యాలగూడ,జనవరి 23, (ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలోనిర్వహిస్తున్న ఆత్మార్పణ,దివ్యహిత మహా కుంభాభిషేక మహోత్సవం, అమ్మవారి రథోత్సవంశు క్రవారం అత్యంతవైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 5





గంటలకుఉత్సవమూర్తులకుపంచామృతాభిషేకములు, పవిత్ర నది జలాలతో 1080 ప్రధాన కలశాలను ఆవాహన చేయగా భక్తులు వాటిని శిరస్సున ధరించి నృత్యములు, వివిధ మంగళ వాయిద్యాలతో ఊరేగింపునిర్వహించారు. మహాప్రసాదము,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు, అమ్మవారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. పవిత్ర కుంభాభిషేకములో పెనుగొండ క్షేత్ర వాసవి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ప్రజ్ఞానందా సరస్వతి బాలస్వామి, శ్రీశ్రీశ్రీ వామన శ్రమ స్వామీజీ వైశ్య గురుమఠం పీఠాధిపతులు పూజలు నిర్వహించారు. వాసవి మాత ఆలయ ఆస్థాన సిద్ధాంతి ఆగమ శిరోమణి బ్రహ్మశ్రీ పీసపాటి లక్ష్మీ గణపతిశాస్త్రి చే మహోత్సవం నిర్వహించారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల?ర్), మాధవి దంపతులు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్,గుడిపాటి నవీన్, డాక్టర్ బండారు కుశలయ్య, కర్నాటి లక్ష్మీనారాయణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, రామ్ శేఖర్, గందె రాము, రంగా శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు ఇడుకుళ్ళ జగదీష్ శ్రావణి, కర్నాటి రమేష్, చిల్లంచర్ల చంద్రశేఖర్,కొండూరు రంగయ్య, గౌరు విజయకుమార్, కమిటీ సభ్యులు, రైస్ మిల్లర్లు, క్లాత్, కిరాణం, అసోసియేషన్ బాధ్యులు, మిర్యాలగూడ పట్టణ పరిసర గ్రామాల ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో రథోత్సవంలో పాల్గొన్నారు.

# ఆడోత్ నగారా ఫ్యామిలీ మెంబర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**పాలక వీడు, జనవరి 23(ప్రజా జ్యోతి):**

పాలకవీడు మండలం జాన్ పహాడ్ దర్గా కల్మెట్ తండా గ్రామంలో జాన్ పహాడ్ దర్గా ఉర్సు సందర్భంగా ఆ గ్రామంలో ఆడోత్ నగారా ఫ్యామిలీ మెంబర్స్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మతాలకు అతీతంగా నిర్వహించేటువంటి జాన్పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలను రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు దూరం నుంచి వస్తుంటారు. కాబట్టి వాళ్లకు అన్నదానం చేయాలనే ఆలోచనతోటి ఈ యొక్క మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ పోస్టుమాస్టర్, శంకర్ బ్యాంకు, సురేష్, సిపాయి, శివ, సైదా, ఎన్ సిపాయి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు అవసరం -- మునగాల మోడల్ స్కూల్లో కార్యక్రమం

**మునగాల జనవరి 23 (ప్రజా జ్యోతి):--**

16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. యువత ఓటర్లుగా నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీం సభ్యులు వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, ఆర? రామారావు, ఏపీవోతో పాటు బీఎల?లు సంధ్యారాణి, మాణిక్యమ్మ, మణెమ్మ, ఎల్లమ్మ, రూప, శ్రీను, అనిత పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# స్మార్ట్ సీడ్స్ అభివృద్ధి లో డాక్టరేట్ సాధించిన మిర్యాలగూడ వాసి తూముల శ్రీలత

**మిర్యాలగూడ, జనవరి 23,(ప్రజాజ్యోతి) :**



స్మార్ట్ సీడ్స్ డెవలప్మెంట్ లో మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీకి చెందిన శ్రీలత ఉస్మాని యా యూనివర్సిటీ పి.హెచ్.డి డాక్టరేట్ పట్టా సాధించారు. కంప్యూటర్ సైన్స్ విభాగం లో భాగంగా స్మార్ట్ సీడ్స్ సెలక్షన్ మరియు క్రాప్ ఈల్డ్ ప్రిడిక్షన్ అనే అంశం మీద కార్న్ షీడ్, మైజ్ షీడ్ మరియు ఇండియన్ ఈల్డ్ డేటా సెట్స్ ఆధారంగా మెషిన్ లెర్నింగ్ అండ్ డీప్ లెర్నింగ్ మోడల్స్ లో పరిశోధన సాగించారు. ఉస్మానియా ప్రొఫెసర్ డాక్టర్ పి వి సుధా పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు.ఈ పరిశోధన వల్ల మన్నికైన సీడ్స్ ని ఆటోమేటిక్ గా చేసుకొని తద్వారా రైతులు పంట దిగుబడిని పెంచుకోవడానికిరైతులకు, వ్యవసాయనిపుణులకు ఉపయోగకరమైనది గా టెక్నాలజీ ని అభివృద్ధి చేసినట్లు ఆమె తెలిపారు.శ్రీలత తల్లిదండ్రులు నారాయణ, సుగుణ లు కాగా శ్రీలత ఏకైక సంతానం.పదవ తరగతి, ఇంటర్, బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర?ప్లికేషన్( బి.సి.ఏ ) టౌన్ ఫస్ట్ ర్యాంక్ లో పూర్తి చేశారు. నారాయణగూడ రెడ్డి ఉమెన్స్ కాలేజీలో ఎం.ఎస్.ఐ. ఎస్ (పీజీ) మరియు జేఎన్టీయూ కూకట్ పల్లి నుండి ఎం.టెక్ పట్టా సాధించి, రెడ్డి ఉమెన్స్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ డిగ్రీ అండ్ పీజీ ఉమెన్స్ కాలేజీ, షాద్ నగర్ లో లెక్చరర్ గా కొనసాగు తున్నారు.శ్రీలత సాధించడం పట్ల విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, నేతినూరి దామోదర్, 327 యూనియన్ రాష్ట్ర మాజీ నాయకులు గౌడిశాల ముత్తయ్య, నేతినూరి రిషీర, డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసచారి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కోడి రెక్క రవికుమార్, సబ్ ఇంజనీర్ సీతారామారావు , రిటైర్డ్ అకౌంట్ ఆఫీసర్ నామిరెడ్డి దయాకర్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, బంధువులు ప్రత్యేకంగా అభినందించారు.



# ఎనిమిది వార్డులు తమకు కేటాయించాలని టీడీపీ నాయకుల వినతి



**కోదాడ టౌన్, జనవరి 23 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని ఎనిమిది వార్డులు టీడీపీకి కేటాయించాలని పలువురు టీడీపీ నాయకులు శుక్రవారం కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే పద్మావతిని కలిసి విన్నవించినట్లు తెలిపారు. వాటిలో ముఖ్యం గా 1వ వార్డు లో తెలుగుదేశం పార్టీ కి 450 మంది టీడీపీ సభ్యత్వాలు ఉన్నాయని, 13, 18 వార్డులలో టీడీపీ సభ్యత్వాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.స్థానిక అంశాలను పరిగణలోకి తీసుకొని 1, 13, 18 వార్డులు టీడీపీకి కేటాయిస్తే కాంగ్రెస్, టీడీపీలకు లబ్ది కలుగుతుందని వివరించారు.1 వ వార్డు 18 వ వార్డు, 13 వ వార్డు ల లో టీడీపీ కి వస్తాయని స్థానికంగా రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తుంది అని తెలిపారు.14,19,25, 10,34 వార్డులలో కూడా అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టీడీపీ నాయకులు ఓరుగంటి ప్రభాకర్, సైదేశ్వరవు, సీనియర్ నాయకులు కొల్లు నర్సయ్య, సాతులూరి గురవయ్య, కోదాటి గురవయ్య, ఉప్పుగండ్ల శ్రీను, వట్టికూటి సైదయ్య, సంపేట బాలకృష్ణ, ఇటుకూరి సురేష్, గంధం రామకృష్ణ, షేక్ బాబా పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు

**చౌటుప్పల్, జనవరి 23 (ప్రజా జ్యోతి):**

చౌటుప్పల్ పట్టణంలోని గ్రీన్ గ్రోవ్ స్కూల్?లో వసంత పంచమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మాఘ శుక్ల పంచమి సందర్భంగా విద్య, జ్ఞానం, కళలకు అధిదేవత అయిన సరస్వతీ దేవికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.
పసుపు రంగు దుస్తులు ధరించిన విద్యార్థులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా సరస్వతి వందనాలు, భక్తిగీతాలు, విద్య ప్రాముఖ్యతపై సందేశాలు నిర్వహించారు. సరస్వతీ దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాల చైర్పర్సన్ శ్రీ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి గారు చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీమతి ఎస్. లక్ష్మి గారు మాట్లాడుతూ, జ్ఞాన సంపదే సకల సంపదలకు మూలమని పేర్కొన్నారు. విద్యార్థులపై సరస్వతీ దేవి కృపాకటాక్షాలు ఉండాలని, 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి సర్పంచులే ముందు వరుసలో ఉండాలి

## ప్రజలకు అందుబాటులో లేకుంటే పాలన వ్యర్థమే

## డిపిఓ యాదగిరి



**కోదాడ టౌన్,జనవరి 23 ( ప్రజా జ్యోతి):**

గ్రామ సర్పంచులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూర్యాపేట జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) యాదగిరి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని కె. ఆర్.ఆర్ కళాశాలలోపిలుపునిచ్చాం.ఈనెల 19 నుంచి 23 వరకు ఐదు రోజుల పాటు మొదటి విడతలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని . చిలుకూరు,కోదాడ,నడిగూడెం,హుజూర్?నగర్, అనంతగిరి, చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల్లో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు నిర్వహించిన ఈ శిక్షణ ముగింపు . ఈ సందర్భంగా శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన సర్పంచులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామస్థాయి సమస్యలను వేగంగా గుర్తించి పరిష్కరించడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం, మౌలిక వసతులు వంటి అన్ని రంగాల్లో గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలన్నారు.శిక్షణలోనేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి గ్రామ పాలనను మరింత పటిష్టం చేయాలని సూచించారు.శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసినసర్పంచులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట, కోదాడడీఎల్పీఓలునారాయణరెడ్డి,పార్థసారథి, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ సింహం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు గట్టు గోపాలకృష్ణయ్య.



**నడిగూడెం, జనవరి 23 ,ప్రజా జ్యోతి:**

విప్లవ సింహం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటవిప్లవ వీరుడు కామ్రేడ్ గట్టు గోపాల కృష్ణయ్య అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. గట్టు గోపాల కృష్ణయ్య77వ వర్ధంతి సభ సభ నడిగూడెం మండలం కరివిరాల గ్రామంలో బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతు 1949 జనవరి 22వ తారీఖున బ్రిటిష్ సైన్యాలు ,నైజాం సర్కారు సైన్యాలు గట్టు గోపాలకృష్ణయ్య గారిని అత్యంత కిరాతకంగా పట్టుకొని కాల్చి చంపి శవాన్ని కుటుంబ సభ్యులకు కూడా ఇవ్వకుండానే దహన సంస్కారాలు చేసి ఆ వీరుని మీద కోపం తీర్చుకున్నారని భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన యోధుడు నడిగూడెం జమీందారు పోరాటం చేసి భూములను పేద ప్రజలకు పెంచాడని సనాతన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి దళిత పేద వర్గాల కొరకు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసి ప్రాణాలను అర్పించిన విప్లవ సింహమని బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఎస్కె మస్తాన్, శాఖ కార్యదర్శి కేశ గాని భద్రయ్య, సతీష్ రెడ్డి, సర్దార్, వెంకటరెడ్డి, అంజయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం..

నూతనకల్... జనవరి 23 (ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంతో పాటు అన్ని కార్యాలయాలలో, పాఠశాలలలో అన్ని శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొని జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఓటరు దినోత్సవం నిర్వహిస్తూ ప్రజలకు తమ హక్కుల పైన,విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ పైన అవగాహన కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..



## కొర్ర తండా సర్పంచ్ బుజ్జి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 23, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం కొర్రతండ గ్రామంలో గత మూడు రోజుల క్రితం మృతి చెందిన కొర్ర



తండా సర్పంచ్ కొర్ర బుజ్జి కుటుంబాన్ని కుటుంబాన్ని శుక్రవారం సిపిఐ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం పరామర్శించారు. కొర్ర బుజ్జి అత్త కోర్ర లక్ష్మి గత మూడు రోజుల క్రితం మరణించారు. మృతురాలి లక్ష్మి కుమారులు కొర్ర లాలు నాయక్, కొర్ర శంకర్ నాయక్, కొర్ర బాలాజీ నాయక్, భర్త బిక్కు నాయక్ లను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పరామర్శించి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సిపిఐ జిల్లా మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బచ్చలగోని గాలయ్య యాదవ్, జిల్లా కమిటీ సభ్యుడు కలకొండ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా బి.శరత్ చంద్ర బాధ్యతలు స్వీకరణ

## నల్గొండను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం

### కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్ చంద్ర

**నల్గొండ జనవరి 23(ప్రజా జ్యోతి)**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్?కు నూతన కమిషనర్?గా బి.శరత్ చంద్ర బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిషనర్ బి. శరత్ చంద్ర మాట్లాడుతూ..మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మార్గదర్శకాలు, సూచనల ప్రకారం నల్గొండ పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నల్గొండను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా నల్గొండ పట్టణంలో ఉన్న తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడం, ప్రతి వార్డులో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడం, అలాగే పెండింగ్?లో ఉన్న రెగ్యులర్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడం పై ప్రత్యేక దృష్టి



సారిస్తామని కమిషనర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా నల్గొండ పట్టణాన్ని సుస్థిర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అన్ని చర్యలు చేపడతామని కమిషనర్ బి. శరత్ చంద్ర తెలిపారు. నూతన కమిషనర్ నాయకత్వంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగుతాయని అధికారులు, సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు.



# శ్రీ సరస్వతీ శిశు మందిరిలో 53మంది చిన్నారుల చేత అక్షరాభ్యాసాలు

## బాసర శ్రీ సరస్వతి అమ్మవారి కుంకుమతో పూజలు

**మిర్యాలగూడ, జనవరి 23,( ప్రజాజ్యోతి ):**

వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో సామూహిక అక్షరాభ్యాస



కార్యక్రమాలను శుక్రవారం చేపట్టారు. వివిధ ప్రాంతాలకు చెందిన 53 మంది చిన్నారులచేతల్లిదండ్రులు అక్షరాభ్యాసాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల సమితి, కమిటీ అధ్యక్షుడు ఏచూరి మురహరి, గౌరు దయాకర్ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఆధ్వర్యంలో వసంత



పంచమి రోజున సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలనునిర్వహిస్తూ వస్తున్నామన్నారు. బాసరలోని సరస్వతి అమ్మవారి చేత పూజలు చేయించినకుంకుమతోపాటు ఆమ్మవారి ప్రతిమలను అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న వారికి అందించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తమ పాఠశాలలో 1974 లో పీఠాధిపతుల చేత స్థాపితమైన సరస్వతి అమ్మవారి సన్నిధానంలో అత్యంతసాంప్రదాయబద్ధంగా వేద పండితుల చేత ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న అక్షరాభ్యాస కార్యక్రమాల ద్వారా వేలాదిమంది చిన్నారులు నేడు ఉన్నత స్థాయిలో ఉండటం అభినందనీయమన్నారు. వచ్చే ఏడాది పాఠశాలలో కొలువైన అమ్మవారికి దేవాలయ నిర్మాణం చేపట్టి మరింతగా అభివృద్ధి పథంలోకి పాఠశాలను తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు గూడూరు శ్రీనివాసరావు, నందికొండ చంద్రయ్య, రామ్ కుమార్, ఏచూరి భాగ్యలక్ష్మి తో పాటు పాఠశాల ప్రధానాచార్యులు చెన్నూరు రవికుమార్, మాతాజీలు గాదె స్వాతి, తుపాకుల నాగమణి, బేతంశెట్టి మానస, నడ్డి రేణుక, జయశ్రీ,, పందిరి శ్రావణి,ఆవుల నాగలక్ష్మి, గుంజపార్వతి, సత్యవతి, తల్లిదండ్రులుపాల్గొన్నారు.

# లోటస్ ఐఐటీ -నీట్ ఫౌండేషన్ పాఠశాలలో సరస్వతీ అమ్మవారి జయంతి వేడుకలు

**కోదాడ టౌన్, జనవరి 23 ( ప్రజా జ్యోతి):**

కోదాడ ఐఐటి నీట్ ఫౌండేషన్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా సర్వవిద్యలకు ఆధారం సరస్వతి దేవి కనుక పాఠశాలలో చిన్న పెద్ద తేడా లేకుండా పుస్తకాలు, కలాలు అమ్మవారి దగ్గర పెట్టి అమ్మవారిని ఆరాధించడం జరిగింది . అంతేగాకుండా వసంత పంచమి విశిష్టతను, జ్ఞానానికి,విద్యకు, కలలకు ఆదిదేవత అయిన సరస్వతి దేవికి గల శారద,వాణి,భారతి వీణపాణి, జ్ఞానేశ్వరి,



శ్వేతాంబర విద్యా రూపీని వంటి అనేక పేర్లతో అమ్మవారిని పిలుస్తారని, బ్రహ్మ దేవుని శక్తి గా,సకల కళలను ప్రసాదించే తల్లిగా ఆమెను ఆరాధిస్తారని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నందకిషోర్, సింధు , ప్రిన్సిపాల్ డి. సైదులు యాదవ్ , డైరెక్టర్లు కే చంద్రశేఖర్ , టి అంజయ్య , కరస్పాండెంట్ బి రామారావు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాములమ్మ కుటుంబానికి మురళి పరామర్శ

చౌటుప్పల్, జనవరి 23 ( ప్రజా జ్యోతి )

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డుకు చెందిన సిరికొండ రాములమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం కిడ్నీ వ్యాధి తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొబ్బిళ్ల మురళి శుక్రవారం రాములమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రాములమ్మ భర్త సిరికొండ నరసింహకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచరగుంట్ల శశిధర్ రెడ్డి, అన్నారం బాలయ్య, మాజీ వార్డు సభ్యులు మలిగే యాదయ్య, మొగుధాల మల్లేష్ గౌడ్, బోయ మంకులు, మలిగే నరసింహ, మల్లేష్, బాతరాజు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి చేరిక

**మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**

ఆలేరు జనవరి 23 (ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతే కనకమ్మ వెంకటేశు శుక్రవారం మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి



రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, మోరిగాడి వెంకటేష్, కొలుపుల హరినాథ్, బింగి రవి ,గిరిరాజు వెంకటయ్య, ఫయాజ్, రవీందర్, చాశివ, పెద్ద పుల్లయ్య తదితరు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు మరువలేనివి

**కబడ్డీ విజేతల కు బహుమతి ప్రధానం చేసిన తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం, జనవరి 23, (ప్రజాజ్యోతి) : నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశం కోసం చేసిన సేవలు మరువలేనివని సంస్థాన్ నారాయణపురం మండలం తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా కబడ్డీ క్రీడల పోటీలను నిర్వహించారు. మొదటి బహుమతి విజేతగా ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు, రెండో విజేతగా శాలివాహన సంఘం జట్లు గెలుపొందాయి. వారికి ఈ సందర్భంగా బహుమతి ప్రధానం చేశారు. అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత 50 ఏళ్ల క్రితం నేతాజీ



యువజన సమాఖ్య స్థాపించి గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగన్, గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, నేతాజీ యువజన సమాఖ్య ప్రధాన సలహాదారు దేశిడి నరేందర్ రెడ్డి, అధ్యక్షుడు రుద్ర రాములు, ప్రధాన కార్యదర్శి పబ్బు మాధవులు, సభ్యులు కట్ల పద్మాచారి, రాపర్తి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ గుత్తా ఉమా దేవి, బచ్చనగోని గాలయ్య, ఉపసర్పంచ్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వసంత పంచమి వేడుకలు



**జ్ఞానప్రదాయిని శ్రీసరస్వతీ మాత**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 23(ప్రజాజ్యోతి):సంస్కారవంతమైన విజ్ఞానం అందించడం వలన బాల్యం నుండే చిన్నారులలో నైతిక విలువలు, సంస్కృతి, సాంప్రదాయాలు పెంపొందుతాయని యాజమాన్య కమిటీ అధ్యక్షులు ఒంటెద్దు శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ సరస్వతి పీఠం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పథకమూరి శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం వసంత పంచమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీసరస్వతి విద్యానిలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కందుల శ్రీరామ్ కుమార్ మాట్లాడుతూ శ్రీసరస్వతీ మాత దీవెనలతోనే జ్ఞాపకశక్తి, వివేకం కలుగుతుందని తెలిపారు.గోమాత పూజా కార్యక్రమాలు, హోమం నిర్వహించారు.కార్యక్రమానికి ముందు సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య ప్రధానోపాధ్యాయులు కర్పూరం కవిత, యాజమాన్య కమిటీ వైస్ చైర్మన్ గుండా రమేష్, సెక్రటరీ, కరస్పాండెంట్ పర్వతం శ్రీధర్, సభ్యులు నాగవెల్లి ప్రభాకర్, పీవీ లక్ష్మీనారాయణ, కొత్త మల్లికార్జున్, గట్ల సోమయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వసంత పంచమి వేడుకలు

**భక్తిశ్రద్ధలతో సరస్వతీ దేవి వేడుకలు**

**సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు**

**మార్కండేయ స్వామి ఆలయంలో భక్తుల సందడి**

**నాగార్జునసాగర్ జనవరి 23 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ పైలన్ కాలనీలో శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువై ఉన్న చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవి ఆలయంలో వసంత పంచమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు శ్రీపాద శాస్త్రి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు, శుక్రవారం తెల్లవారుజాము నుండే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు,వసంత పంచమి కావడంతో చిన్నారులకు తల్లిదండ్రులు భారీగా తరలివచ్చి అక్షరాభ్యాసాలు చేయించారు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ వేడుకల్లో భాగంగా హర్షిత మరియు వారి బృందం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన





భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు.ఈ కార్యక్రమం హర్షిత,చెరుపల్లి సతీష్,కుకుడాల మల్లికార్జున రావు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చింతలపాలెం, జనవరి 23 (ప్రజా జ్యోతి): గుడిమల్కాపురం సబ్?స్టేషన్ పరిధిలో సోలార్ 11 కేవీ కొత్త లైన్ల ఏర్పాటులో భాగంగా మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. సోలార్ లైన్ల పనుల నేపథ్యంలో 11 కేవీ తమ్మవరం ఫిడర్ ప్రాజెక్ట్ వైపు ఉన్న లైన్లు, అలాగే 11 కేవీ ప్రాజెక్ట్ ఫిడర్?పై నెమలిపురి కాలనీ కు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు చింతలపాలెం విద్యుత్ ఏఈ సైదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# ఐకమత్యంగా పనిచేసే గెలుపుబావుట ఎగురవేయాలి..!



**- జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్షణ్**

**ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లతో కలిసి సమీక్షా సమావేశం**

మిర్యాలగూడ, జనవరి 23,( ప్రజాజ్యోతి ): నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా పనిచేసే మిర్యాలగూడ మున్సిపాలిటీ పై గెలుపు జెండా ఎగురవేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్డూరి లక్ష్మణ్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మంత్రి పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, చిరుమర్రి కృష్ణయ్య లతో కలిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని వార్డులలో రిజర్వేషన్లకు అనుకూలంగా ప్రజాధరణ కలిగిన అభ్యర్థులను ఎంపిక చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లాలన్నారు. నాయకులు,కార్యకర్తలు ఏకతాటిపైకి వచ్చి మొత్తం వార్డులను కైవసం చేసుకునేలా కష్టపడి పని చేయాలన్నారు.

